తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

02 అక్టోబర్ 2026

సంపుటి 03

సంచిక 353

పేజీలు 8

వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com








https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
02 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 353
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com





## యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- ప్రతి ఉద్యోగి పేదల ఆవేదనను అర్థం చేసుకోవాలి
- సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల లక్ష్యం
- ఢిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని



న్యూఢిల్లీ, అక్టోబర్ 01తరంగాలు న్యూస్ ప్రతినిధి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత

మిగతా 2వ పేజిలో..

## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు?

- సర్ ప్రక్రియతో ప్రజాస్వామ్యం పూర్తిగా ధ్వంసం
- సీఈసీ రాజీనామా చేసి అప్రూవర్‌గా మారాలి
- మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్ పై విచారణ జరపాలి
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్
- ఈసీపై మరోసారి రాహుల్ గాంధీ ప్రశ్నల వర్షం
- నేటినుండి సర్‌పై ఇండియా కూటమి ఆందోళనలు



న్యూఢిల్లీ, అక్టోబర్ 01 తరంగాలు న్యూస్ ప్రతినిధిఅసలు ఫామ్ 6లో మార్పులకు ఆదేశాలు ఎవరి నుంచి వెళ్లాయి, ఎవరు వీటిని ఆమోదించారు, ఇందులో సాఫ్ట్ వేర్ నిర్వహిస్తున్న టీసీఎస్ పాత్ర ఎంత అన్న అంశాలు కూడా తెరపైకి వస్తున్నాయి. వీటిపై ఇవాళ విపక్ష నేత రాహుల్ గాంధీ ఈసీతో పాటు టీసీఎస్ ను కూడా ప్రశ్నిస్తూ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఫామ్ 6లో చేసిన మార్పులకు ఎవరి నుంచి ఆదేశాలు వెళ్లాయి, వాటిని ఎవరు ఆమోదించారంటూ ప్రశ్నించారు. అలాగే

మిగతా 2వ పేజిలో..

## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు తాత్కాలిక బ్రేక్

- నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం
- ఖైరతాబాద్ ఉపఎన్నిక విజయారెడ్డి పిటిషన్
- నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని వినతి



హైదరాబాద్, అక్టోబర్ 01తరంగాలు న్యూస్ ప్రతినిధి హైకోర్టులో పిటిషన్‌పై తుది పరిష్కారం వచ్చేంత వరకూ ఖైరతా బాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి బై పోల్ నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం చేసింది. దీంతో ఈ నియోజక వర్గంలో ఉప ఎన్నిక నిర్వహణ ప్రక్రియపై విచారణ తేలేంత వరకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దానం నాగేందర్ ఎన్నికల కమిష న్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఈ మేరకు ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలంటూ 2024 జనవరిలోనే విజయారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ సింగిల్ బెంచ్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉందని విజయారెడ్డి తరఫు న్యాయవాది సీజే ధర్మాసనం దృష్టికి తాజాగా తీసుకెళ్లారు. ఈ క్రమంలో దానిపై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకూడదని ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని

మిగతా 2వ పేజిలో..

# రెండు డీఏలు మంజూరు

### తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

- ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త
- ఏడాదికి రెండున్నర వేలకోట్ల అదనపు భారం
- ఒక డీఏ రాబోయే జీతాలతో కలిపి పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- ఎల్‌నినో పరిస్థితులపై భేటీలో సుదీర్ఘ చర్చ
- కరవు పరిస్థితులపై చర్యలకు సమాలోచనలు
- ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లపై పలు సూచనలు
- ప్రాజెక్టులపై పునస్సమీక్షించాలని నిర్ణయం
- 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టుల నిలిపివేత
- డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు న్యూ పాలసీ

హైదారాబాద్, అక్టోబర్ 01తరంగాలు న్యూస్ ప్రతినిధి తెలంగాణలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకులతో ఇటీవల జరిపిన చర్చల అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో ఉద్యోగులకు, పింఛనుదారులకు నిలిచిపోయిన పెండింగ్ కరువు భత్యాల్లో రెండు విడతల డీఏల విడుదలకు కేబినెట్ అధికారిక ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు , రిటైర్డ్ పెన్షనర్లకు వేతనాల పరంగా పెద్ద ఊరట లభించనుంది.కేబినెట్ నిర్ణయాల ప్రకారం.. ఉద్యోగులకు 3.64 శాతం , 2.74 శాతం చొప్పున మొత్తం రెండు డీఏలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఒక డీఏను త్వరలోనే రాబోయే జీతాలతో కలిపి పంపిణీ చేయనుండగా, మరో డీఏను రాబోయే పండు గలు, తదుపరి షెడ్యూల్ ప్రకారం విడుదల చేయనున్నారు. అంతేకాకుండా, ఉద్యోగులు , పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 10,000 కోట్ల పాత జిపిఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ బిల్లుల బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తూ రాబోయే కాలంలో పూర్తిగా చెల్లించేలా బడ్జెట్ కేటాయింపులపై స్పష్టమైన కార్యాచరణకు అంగీకారం తెలిపింది. డీఏల విడుదలతో పాటు పే రివిజన్ కమిషన్ నివేదిక అమలుపై కూడా కేబినెట్ భేటీలో విస్తృతంగా



చర్చించారు. పీఆర్సీ కమిటీ అందించే తుది నివేదికను పరిశీలించి, వీలైనంత త్వరగా కొత్త వేతన సవరణపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ

మిగతా 2వ పేజిలో..

# యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు?

టీసీఎస్ లో ఈ మార్పులకు ఎవరు ఆమోదం తెలిపారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఆన్‌లైన్ 'ఫారం 6' చట్టవిరుద్ధంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిని స్వయంగా ఎన్నికల సంఘంలో కమిషనర్లే అభ్యంతరంగా నమోదు చేశారని రాహుల్ గుర్తుచేశారు. ఆ మార్పులు చేయమని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ను ఎన్నికల సంఘంలో ఎవరు ఆదేశించారని ఆయన ప్రశ్నించారు. టీసీఎస్ లో ఎవరు దీనికి ఆమోదం తెలిపారని కూడా అడిగారు. అలాగే, అలా చేయడానికి వారిపై ఒత్తిడి తీసుకువచ్చారా అని కూడా రాహుల్ గాంధీ వరుసగా ప్రశ్నలు సంధించారు. దీంతో టీసీఎస్ కూడా ఈ వ్యవహారంలో జవాబు చెప్పాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ముఖ్యంగా ఈసీ నుంచి తమకు వచ్చిన ఆదేశాలు, వాటి అమలుకు సంస్థలో ఎవరు ఆమోదం తెలిపారన్న అంశాల్ని ఇప్పుడు టీసీఎస్ బయటపెడుతుందా లేక ఈసీపైనే నెపం వేసి తప్పించుకుంటుందా అన్న చర్చ జరుగుతోంది.

## ఖైరతాబాద్ ఉప ఎన్నికకు తాత్కాలిక బ్రేక్

హైకోర్టుని కోరారు. ఈలోపు ఎన్నికల సంఘమే స్పందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పిటిషన్ పై తుది తీర్పు వచ్చేదాకా ఖైరతాబాద్ ఉప ఎన్నిక నోటిపికేషన్ జారీ చేయమని హైకోర్టుకు ఈసీ తెలిపింది.

కాగా.. ప్రస్తుతం తెలంగాణలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ అనర్హతకు గురైన నేపథ్యంలో ఆ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయింది. ఈ క్రమంలో ఖైరతాబాద్ ఎలక్షన్ షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించాల్సి ఉంది. అయితే ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా ఎన్నికల కమిషన్? కు ఆదేశాలు జారీ చేయాలంటూ దివంగత నేత పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఇంకా హైకోర్టు తుది తీర్పు వెల్లడించకముందే భారత ఎన్నికల సంఘం తెలంగాణ హైకోర్టుకు కీలక విషయాన్ని తెలిపింది. విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ పై తుది పరిష్కారం వచ్చేంత వరకూ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి బై పోల్ నోటిఫికేషన్ జారీ చేయబోమని ఈసీఐ స్పష్టం చేసింది. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహణ ప్రక్రియపై విచారణ తేలేంత వరకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి శ్రద్ధాంజలి జ్ఞాపక పత్రం అందజేత



నర్సంపేట ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఆయన ప్రజాసేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిన శ్రద్ధాంజలి జ్ఞాపక పత్రాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ కీర్తిశేషులు పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నకు శ్రద్ధాంజలి జ్ఞాపక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా జీవితంలో అందించిన సేవలను అధికారులు స్మరించుకున్నారు.



తెలంగాణ శాసన సభ

శ్రద్ధాంజలి

"వరంగల్ జిల్లాలోని, నర్సంపేట్ శాసన సభ నియోజకవర్గం మాజీ సభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఈ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరిస్తూ, 2026 సెప్టెంబర్ 8వ తేదీన తెలంగాణ శాసన సభ ఘనంగా నివాళులర్పించింది.

మాజీ సభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

అను సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి, శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది.

(గడ్డం ప్రసాద్ కుమార్)
సభాపతి
తెలంగాణ శాసన సభ

# రెండు డీఏలు మంజూరు

ఉద్యోగ సంఘాల విన్నపాలను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అంశాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న కొత్త భూపరిపాలన వ్యవస్థ, నిషేధిత భూముల జాబితా సమీక్ష , రైతులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాల అమలుపై సభలో చర్చ జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ నిధుల మంజూరుకు మంత్రివర్గం అమోదముద్ర వేసింది. గురువారం నాటి కేబినెట్ సమావేశం బహుళ ప్రాధాన్యత కలిగిన నిర్ణయాలతో ముగిసింది. దసరా, దీపావళి పండుగల వేళ విడుదలైన రెండు డీఏల నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ నిర్ణయానికి సంబంధించిన పూర్తి వివరాలు, చెల్లింపుల షెడ్యూల్ , అర్హతలతో కూడిన అధికారిక జీవోలు ఆర్థిక శాఖ ద్వారా త్వరలోనే వెలువడనున్నాయి. ఎల్ నినోను ఎదుర్కోవడంపై కేబినెట్ లో చర్చించారు. సబ్ కమిటీని నియమించనున్నారు. కేంద్రాన్ని సాయం అడగాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున కరవు మండలాలను ప్రకటించి తగిన సాయం అందించాలని కేంద్రాన్ని తెలంగాణ కేబినెట్ కోరింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దిల్లీకి మంత్రుల బృందం వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సుమారు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీని మంత్రివర్గం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లోని భూముల క్రమబద్ధీకరణ కోసం కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఎల్?నినో పరిస్థితులపై కేబినెట్?లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. అఖిల పక్షంతో పాటు రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేసి ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కరువు మండలాలు ప్రకటించడంతో పాటు.. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ విజ్ఞప్తి చేసింది. ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది. ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఈ సీజన్‌లో సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, సిబ్బంది, మౌలిక వసతులను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌నినో పరిస్థితులు, ఉష్ణోగ్రతల ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినట్లు కేబినెట్‌లో చర్చించారు. తెలంగాణలో సాధారణంగా రోజువారీ విద్యుత్ వినియోగం సుమారు 15 వేల మెగావాట్ల వరకు ఉండగా.. ఈ సీజన్‌లో పీక్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరింది. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 16,613 మెగావాట్లుగా ఉంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కేబినెట్ నిర్ణయించింది. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 7,800 మెగావాట్ల కొత్త విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పోటీ బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ పనులను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టనున్నారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత పండ్ల మార్కెట్ నిర్మించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. జూన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సుమారు 240 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం అప్పట్లో వెల్లడించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని కేబినెట్ నిర్ణయించింది. గతంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టులను నిలిపివేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, వ్యయం, ప్రయోజనాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రభుత్వం సమీక్ష కొనసాగించనుంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పోస్టును మంజూరు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలను సమన్వయం చేసేందుకు నలుగురు గ్రూప్-1 అధికారులను నియమించేందుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో డిజిటల్ మీడియా సంస్థలకు సంబంధించి ప్రత్యేక ప్రకటన విధానాన్ని తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) విధానానికి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీ రూపొందించనున్నారు. ఈ విధానం ద్వారా డిజిటల్ మీడియాకు ప్రభుత్వ ప్రకటనల జారీకి ప్రత్యేక మార్గదర్శకాలు ఏర్పడే అవకాశం ఉంది.

# చేనేత క్లస్టర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,, అక్టోబర్ 1, తరంగాలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం జిల్లాలోని కొత్తవాడ లోని మట్టేవాడ,దయానంద్ చేనేత క్లస్టర్లను సందర్శించి, అక్కడి ఉత్పత్తుల తయారీ విధానంను పరిశీలించారు. చేనేత కార్మికులకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ సదుపాయాలపై అధికారులతో చర్చించారు. స్థానికంగా తయారయ్యే చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికల ద్వారా ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ ఎక్స్‌పోర్ట్ హబ్‌ను వినియోగించుకుని జిల్లాలో తయారయ్యే చేనేత, ఇతర స్థానిక ఉత్పత్తులకు ఎగుమతి అవకాశాలను పెంపొందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లో అభివృద్ధి చెందుతున్న పర్యాటక రంగాన్ని అనుసంధానం చేసుకుని స్థానిక ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలన్నారు. చేనేత కార్మికులు, ఉత్పత్తిదారుల



సంఘాలకు అవసరమైన సాంకేతిక శిక్షణ, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్ తదితర అంశాల్లో సహకారం అందించి, వరంగల్ చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో గుర్తింపు వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారినరసింహ మూర్తి, మరియు రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు,తదితర చేనేత కార్మికులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## 148 ఏళ్ల క్రికెట్ చరిత్రలోనే ఇదే తొలిసారి..!

క్రికెట్ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రికార్డ్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. తొలి 30 ఓవర్లలోనే 300 పరుగులు చేసిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో గౌహతి వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో 406 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన భారత్.. శుభ్‌మన్ గిల్(130 బంతుల్లో 25 ఫోర్లు, 8 సిక్స్‌లతో 217 నాటౌట్), రోహిత్ శర్మ(75 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 101) విధ్వంసకర బ్యాటింగ్‌తో 29.1 ఓవర్లలోనే 300 పరుగులు చేసింది. మరో 39 బంతులు మిగిలి ఉండగానే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డ్ విజయాన్ని అందుకుంది. క్రికెట్ చరిత్రలోనే మరే జట్టు కూడా 30 ఓవర్లలోపు 300 పరుగులు చేయలేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడటంతో ఈ రికార్డ్ సాధ్యమైంది. 10 ఓవర్లలోనే 92పరుగులు చేసిన ఈ జోడీ.. 21.1 ఓవర్లలో 200 పరుగుల మైలురాయిని అందుకుంది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 200 పరుగులు చేసిన జట్టుగానూ భారత్ నిలిచింది. తొలి వికెట్‌కు 255 పరుగులు జోడించిన అనంతరం రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగినా.. క్రీజులోకి వచ్చిన కోహ్లీ దూకుడుగా ఆడాడు. శుభ్‌మన్ గిల్ కూడా బౌండరీల మోత మోగించడంతో భారత్ 29.1 ఓవర్లలోనే (175 బంతుల్లో) 300 పరుగులు చేసి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. గతంలో సౌతాఫ్రికా మాత్రమే 32.2 ఓవర్లలో 300 పరుగులు చేసింది. 2006లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఈ ఫీట్ సాధించింది. 2006లో శ్రీలంకపై ఇంగ్లండ్ 33.1 ఓవర్లలో, 2009లో శ్రీలంకపై భారత్ 34.1 ఓవర్లలో 300 పరుగులు చేశాయి. ఈ పాత రికార్డ్‌లన్నింటిని తాజాగా భారత్ బద్దలుకొట్టింది. 30 ఓవర్లలోపే 300 పరుగులు సాధించిన తొలి జట్టుగా చరిత్రకెక్కింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. నామమాత్రపు ఆఖరి వన్డే శనివారం న్యూ చండీఘడ్ వేదికగా జరగనుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 1 తరంగాలు**

వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుచెరుకు ముత్తయ్యకు 54000 వేలు,నల్ల రంగయ్య కు 22000 వెలు,రాగీరు ముత్యాలుకు 22000 వెల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరాస్వామి.తుమ్మల సత్యనారాయణ రెడ్డి. మొగిలిపాక నర్సింహ.మాజీ సర్పంచ్ పోలేపల్లి స్వామి. బాలకృష్ణ.ఇంజమూరి రమేష్.పోలేపల్లి బాలనర్సింహా.అశోక్.యెస్ కె చంద్ పాషా.వేముల మల్లయ్య.దేశాపాక సుదర్శన్.గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లే జోన్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 1 తరంగాలు**

వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో గురువారం చదువుల గురువు పనుమటి నారాయణ రెడ్డి 18వ వర్ధంతినీ పురస్కరించుకొని పిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పనుమటి మధుసూదన్ రెడ్డి, పనుమటి నరేందర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దాదాపు 1 ఒక లక్ష 90 తొంభై వేల రూపాయలు ఖర్చుతో విద్యార్థులు ఆడుకోవటానికి ప్లే జోన్ ను ఏర్పాటు చేశారు. ఈయొక్క ప్లే జోన్ నీ గ్రామ సర్పంచ్ పనుమటి మమత నరేందర్ రెడ్డి కీర్తిశేషులు పనుమటి నారాయణ రెడ్డి సతీమణి పనుమటి లక్ష్మమ్మ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప,ఉప సర్పంచ్ నారగొని అశోక్ గౌడ్, వార్డు సభ్యులు దండబోయిన శారద, చేగూరీ నర్సింహా, పనుమటి కలమ్మ, శ్యామల భారతమ్మ, మాజి ఉప సర్పంచ్ జిల్లాల మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ భారతమ్మ గోపాల్,మాజీ ఉప సర్పంచ్ పల్లె పావని పాండు,మాజీ వార్డు సభ్యులు పనుమటి అనంత రెడ్డి,గోద లక్ష్మయ్య,నారగొని శంకరయ్య,రాజమల్లు, పల్లె శ్రీశైలం,కలుకూరి బాల నరసింహ, వెంకటేష్,పల్లె శేఖర్,బొల్లారం జహంగీర్, కాసుల పరమేశ్,కాసుల శ్రీను,నోముల భాను, చేగూరి మైసయ్య,పల్లె మహేష్,ఎల్లయ్య మరియు గ్రామ పంచాయతీ కార్మికులు,మహిళలు, పిఎన్ఆర్ యువసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద రాజేశ్వర్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1,తరంగాలు** : వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ భర్త, సీనియర్ రాజకీయ నాయకుడు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావును వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించారు.

ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న వరద రాజేశ్వర్ రావును ఎమ్మెల్యే నాగరాజు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను కూడా అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరద రాజేశ్వర్ రావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



పాలేరుఆర్సీఅక్టోబర్01(తరంగాలు). నేల కొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాల్సిందిగా కొడాలి గోవింద రావు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆహ్వానం

# సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





- ఇంటి పైకప్పుపై సోలార్.. కరెంట్ బిల్లుకు చెక్!
- రూఫ్‌టాప్ సోలార్‌తో విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవాలి
- మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట, అక్టోబర్ 1 (తరంగాలు):** సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని,విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో గృహ విద్యుత్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి సూర్యఘర్--ముఫ్త్ బిజిలీ యోజనపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 'సేవా--సేతు' కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీతో పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

అర్హత కలిగిన కుటుంబాలు ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పథక ప్రయోజనాలు, దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యక్షంగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి-రాజేందర్ , మార్త సారంగపాణి, రహీమ్ తదితరులు స్వయంగా ఆన్‌లైన్‌లో సూర్యఘర్ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ దానయ్య, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి--రాజేందర్, ఏడీలు నటరాజ్, రవి, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, తిరుపెల్లి వాణి--కుమారస్వామి, ఏఈ తరుణ్, సోలార్ కంపెనీ, బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి




### అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంపీ కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీ ఫండ్స్‌తో చేపట్టిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు వాటికి సంబంధించిన చెల్లింపులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, గర్భిణీల వివరాలను వంద శాతం నమోదు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీల్లో మధుమేహ రోగులకు ఇన్సులిన్ అందుబాటులో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. ఓపీ విధానంలో కొనసాగుతున్న క్యాన్సర్ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు.ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాలల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలని సూచించారు.





ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, అధికారుల పనితీరుతోనే సమాజంలో అభివృద్ధి, మార్పు కనిపిస్తుందని అన్నారు. వరంగల్ మ్యూజియం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రాంతాలను రహదారుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.





### ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి: కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగు రైతులకు మేలు చేస్తుందని, ఈ అంశంపై వ్యవసాయ శాఖ అధికారులు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు, నిత్యావసర సరుకులు తెప్పించుకునే పరిస్థితిని తగ్గించి స్థానికంగా కూరగాయల సాగును ప్రోత్సహించాలన్నారు.

వరి, పత్తి తదితర పంటలతో పోలిస్తే కూరగాయల సాగుతో అధిక లాభాలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ధర్మసాగర్ సర్వీస్ రోడ్డు వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ధర్మసాగర్ పీహెచ్‌సీలో పరిస్థితులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని, ముఖ్యంగా మ్యాథ్స్, ఇంగ్లిష్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్‌కు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు.

### ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి: కేఆర్. నాగరాజు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. హసన్‌పర్తి, ఓఆర్ఆర్--దేవన్నపేట, టేకులగూడెం, వంగపహాడ్, మడికొండ తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమ అబార్షన్లకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో సంయుక్త చర్యలు చేపట్టాలని సూచించారు.

# వైద్యం అనేది వ్యాపారం కాదు..ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత

- ప్రజారోగ్య సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం
- అక్టోబర్ 6న కరీంనగర్‌లో నిర్వహణ- పోస్టర్ ఆవిష్కరించిన కల్వకుంట్ల కవిత



**కరీంనగర్,అక్టోబర్ 1 (తరంగాలు ప్రతినిధి ):** కరీంనగర్ జిల్లాలో ప్రజారోగ్య రంగంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో అక్టోబర్ 6న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. అత్యవసర వైద్యం 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు, వైద్య పరీక్షలు నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, రోగుల బంధువులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాలని ఆమె కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసర పరీక్షలు, అధిక బిల్లులపై కఠిన నియంత్రణ ఉండాలని, చికిత్సకు సంబంధించిన ఫీజులు, ఖర్చుల్లో పారదర్శకత తీసుకురావాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. "వైద్యం అనేది వ్యాపారం కాదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత" అనే అంశాన్ని గుర్తుంచుకోవాలని ఆమె పేర్కొన్నారు. "ప్రజారోగ్య రంగంలోని సమస్యలు -- పరిష్కార మార్గాలు" అనే అంశంపై అక్టోబర్ 6న ఉదయం 11 గంటలకు కరీంనగర్ మంచిర్యాల చౌరస్తా సమీపంలోని హోటల్ మహతిలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు, ఆరోగ్య నిపుణులు, సామాజిక ఆలోచనా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ అంకం శివరాణి, మానకొండూర్ ఇన్‌చార్జ్ చెన్నమల్ల చైతన్య, హుజూరాబాద్ ఇన్‌చార్జ్ సంతోష్ యాదవ్, చొప్పదండి నియోజకవర్గ నాయకులు మ్యాకల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పిన్నింటి సంగీత రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, బుడిగె పర్వారం గౌడ్, బసవేణి రాజేందర్, కుతాడి శ్రీనివాస్, చండి శ్రీనివాస్, మ్యాక వినోద్, యండి సల్మా, వంగల పవన్, కేతిరెడ్డి జయపాల్, దిటి శరిష రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి

- కొండేటి శ్రీధర్, వన్నాల వెంకటరమణ
- రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యుడు డాక్టర్ రాజ్‌కుమార్ కు బీజేపీ నాయకుల ఘన సన్మానం..




**వర్ధన్నపేట ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):** రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ ఆకాంక్షించారు. ఇటీవల వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యుడిగా ఎన్నికైన లక్ష్మీ గణపతి ఆసుపత్రి నిర్వాహకులు,డాక్టర్ గజవెల్లి రాజ్‌కుమార్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఇప్పటికే కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, సమాజంలోని నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అవసరమైన వారికి అండగా నిలవాలని బీజేపీ నాయకులు ఆకాంక్షించారు. ముఖ్యంగా వైద్య సేవలు, రక్తదానం, ఆరోగ్య అవగాహన, విపత్కర పరిస్థితుల్లో సహాయక చర్యలు వంటి కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. సమాజ సేవ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ రెడ్‌క్రాస్ సొసైటీకి మరింత సేవాభావాన్ని తీసుకురావాలని వారు అభిలషించారు. ఈ సందర్భంగా డాక్టర్ గజవెల్లి రాజ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్. వన్నాల వెంకటరమణ,జిల్లా నాయకులు కొండేటి సత్యం, మండల అధ్యక్షుడు అడుప రాజు, బీజేవైఎం నాయకులు మహంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి మిత్రుడిని కోల్పోవడం బాధాకరం





- టెన్నిస్ కోర్టులో మొదలైన స్నేహం.. ఆత్మీయ బంధంగా మారింది
- డాక్టర్ కుందూరు వెంకటరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతాపం

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1 (తరంగాలు):** సుబేదారి ఆఫీసర్స్ క్లబ్ సభ్యుడు, తనతో కలిసి టెన్నిస్ ఆడే ఆత్మీయ మిత్రుడు డాక్టర్ కుందూరు వెంకటరెడ్డి మృతి తనను తీవ్రంగా కలచివేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. డాక్టర్ కుందూరు వెంకటరెడ్డి మృతదేహాన్ని గురువారం ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. డాక్టర్ కుందూరు వెంకటరెడ్డితో సుబేదారి ఆఫీసర్స్ క్లబ్‌లో పరిచయం ఏర్పడిందని, ఆ పరిచయం టెన్నిస్ ఆట ద్వారా మరింత ఆత్మీయ స్నేహంగా మారిందని తెలిపారు. ఆయనతో కలిసి టెన్నిస్ ఆడిన జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. డాక్టర్ కుందూరు వెంకటరెడ్డి మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక మంచి మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆయనతో ఉన్న స్నేహబంధాన్ని, ఆత్మీయతను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. డాక్టర్ కుందూరు వెంకటరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని ఎదుర్కొనే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రార్థించారు.



## గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1,తరంగాలు :గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. గో సమ్మాన్ అభియాన్ తెలంగాణ ఇంచార్జ్ సన్మాదిక్ దాస్ మహారాజ్ గురువారం బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యక్రమాలు, లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు ప్రదీప్ రావు ను కోరారు. వారి వివరాలను, కార్యక్రమాల ఉద్దేశాన్ని తెలుసుకున్న ప్రదీప్ రావు గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గోవుల సంరక్షణ అనేది ఒక్కరి బాధ్యత కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందని ప్రదీప్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ ప్రతినిధులు వరంగల్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంస్థలు, గోశాలలు, గో సంరక్షణ కార్యకర్తలను కలిసి తమ కార్యక్రమాలను వివరించనున్నారని తెలిపారు. వరంగల్ జిల్లాలో గోవుల సంరక్షణ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ కమిటీకి గో సమ్మన్ అభియాన్ కి సహకరించాలని, వారి కార్యక్రమాలకు అండగా నిలవాలని ఎర్రబెల్లి ప్రదీప్ రావు పిలుపునిచ్చారు. వీరితోపాటు వరంగల్ ప్రబారి జంగా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీ శ్వేతను కలిసిన రెడ్‌క్రాస్ నూతన పాలకవర్గం

- సీపీ శ్వేతతో చైర్మన్ బేతి అశోక్ బాబు భేటీ
- సేవా కార్యక్రమాలపై చర్చ.. ఘనంగా సన్మానం

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 1,తరంగాలు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా నూతన చైర్మన్ బేతి అశోక్ బాబు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్‌లో నిర్వహించనున్న కార్యక్రమాలపై సీపీ శ్వేతతో చర్చించారు. అనంతరం ఆమెను మర్యాదపూర్వకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శనబోయిన రాజ్‌కుమార్, ట్రెజరర్ బోల్లం శివ, ఎం.సి. సభ్యులు కుసుమ సత్యనారాయణ, మండల పరిష రాములు, వద్దిరాజు, పుల్లూరి ప్రవీణ్ కుమార్, తిరుపతి రెడ్డి, చొప్పరి సోమయ్య, ముల్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తొమ్మిదవ పోషణ మాసం సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు

- వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు సన్మానం
- అంగన్వాడీ సూపర్వైజర్ రమ



**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్:0(తరంగాలు)** ఖానాపురం మండల స్థాయి తొమ్మిదవ పోషణ మాసం సదస్సు ఖానాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అంగన్వాడీ సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా . ఈ సమావేశానికి ఎంపీడీవో అద్వైత, ఎమ్మార్వో నంగునూరి రమేష్, సర్పంచ్ దాసరి రమేష్, షేర్ స్వచ్ఛంద సంస్థ జన్ను ప్రభాకర్, హాజరై సమావేశం ఉద్దేశించి ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారము ఆకుకూరలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండుటకు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఎమ్మార్వో నంగునూరి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పోషక ఆహారం పిల్లలకు అందిస్తున్నారని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం అంగన్వాడి సెంటర్లలో ఉంటుందని అలాగే మహిళలు ఆరోగ్య కరమైన పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు చెప్పే చదువు మరియు పోషక ఆహారము భవిష్యత్తులో వారికి ఆరోగ్యకరంగా ఉంటుందని పిల్లలను అంగన్వాడి సెంటర్లలో క్రమశిక్షణతో కూడిన చదువు మరియు మాటలు బోధించాలని తెలియజేశారు. ఏపిఎం రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ కలుషితం లేని వాతావరణము కాపాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. షేర్ స్వచ్ఛంద సంస్థ జన్ను ప్రభాకర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా బాల కార్మికులు లేకుండా బాలల అక్రమ రవాణా జరగకుండా అవగాహన కలిగి ఉండాలని బాలలకు సంబంధించి ఎటువంటి సమస్యలు వచ్చిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా,పోలీసు 112 నెంబర్ కు,లేదా షేర్ స్వచ్ఛంద సంస్థకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, వృద్దులు,ఎఎన్ఎం రాగం సునీత, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శుక్రవారం, 02 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఆరోగ్యకరమైన తరానికి పోషకాహారమే పునాది

- ఎంపీడీఓ అద్వైత, తహసీల్దార్ నంగునూరి రమేష్



**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్ 1 (తరంగాలు)**: ఆరోగ్యకరమైన తరానికి పోషకాహారమే పునాది అని ఎంపీడీఓ అద్వైత, తహసీల్దార్ నంగునూరి రమేష్ అన్నారు. ఖానాపురం మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిదో పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ అద్వైత, తహసీల్దార్ నంగునూరి రమేష్ హాజరై మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో పోషకాహార లోపం, రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్ వంటి పోషక విలువలు కలిగిన కూరగాయలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కొబ్బరి, రాగి, పాలు వంటి పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.మహిళలకు ఎప్పటికప్పుడు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రక్తహీనతను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలని సూచించారు. చిన్నారులకు బాలామృతం ఎంతో ప్రయోజనకరమైన పోషకాహారమని, దానితో లడ్డూలు, దోసెలు, చపాతీలు తదితర ఆహార పదార్థాలను తయారు చేసి అందించవచ్చని వివరించారు.అలాగే 3 నెలల వయస్సు నుంచి 2 సంవత్సరాల వరకు పిల్లల ఎదుగుదలలోని వివిధ దశలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, అభివృద్ధిలో లోపాలు కనిపిస్తే తొలిదశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రమేష్, బాల్య వివాహాల నిరోధక ఎన్‌జీవో ప్రతినిధి ప్రభాకర్, ఏపీఎం రామాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, వృద్ధులు, ఏఎన్ఎం రాగం సునీత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**పాలేరు ఆర్సీ అక్టోబర్ 01 (తరంగాలు).** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు, కేశవాపురం గ్రామాల నుంచి 50కుటుంబాలు చేరిక బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల నుంచి వలస కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. వివిధ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెంకు చెందిన సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు, తిరుమలాయపాలెం మండలంలోని కేశ్వాపురం, పిండిప్రోలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు.. మొత్తం 50 కుటుంబాలు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్



తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిండిప్రోలు గ్రామాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని,



మంత్రి పొంగులేటి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు పూర్తిచేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. పొంగులేటి నాయకత్వాన్ని నచ్చి, మెచ్చి, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ గూటికి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన వారందరికీ నిరంతరం అండగా నిలుస్తామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో. పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం



**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్:01( తరంగాలు)**
వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖానాపురం మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించే అభ్యర్థి విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.ముఖ్యంగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టడం, అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడం, గ్రామాల వారీగా ఓటర్ల వివరాలను సేకరించి సమన్వయం చేసుకోవడం వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించారు.అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, గ్రామస్థాయిలో ఓటర్లను సమీకరించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు చర్చించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించే అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టభద్ర ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మాజీ ఎఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మహాలక్ష్మి వెంకట నరసయ్య, రామ సహాయం ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ దాసరి రమేష్, కోరే సుధాకర్, పులిగిల్ల యాదగిరి, బూస అశోక్, బందారపు శ్రీనివాస్ గౌడ్,అబోత్ అశోక్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రాము, తోట రవి, ముద్దంగుల సంపత్, గంగాపురం అనిల్, పోతరాజు దేవేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన వున్నం బ్రహ్మయ్య, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి.



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 01 (తరంగాలు).**
నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు అక్కగారైన పావులూరి రమాదేవి దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మరియు స్థానిక సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు.?ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ , మాజీ సొసైటీ చైర్మన్ నంబూరి సత్యనారాయణ , ఎస్సీ సెల్ నాయకులు పొట్టపెంజర నాగులు , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్ర విహారంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది





- గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ - డాక్టర్ వేములపల్లి సుబ్బారావు
- విహారయాత్ర తో సందడి చేసిన గీతాంజలి విద్యార్థులు
- పిన్సిపల్ - రాజేష్

**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్:1( తరంగాలు)**
గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థుల మధ్య కోలాహలం హడావుడి కనిపించింది. దానికి కారణం వారు విహారయాత్రకు వెళ్లడం. విద్యార్థులు ఎంతో ఆనందంగా ఎదురుచూసే విహారయాత్రలను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు గారు విద్యార్థుల్లో నిగూఢమైన ప్రతిభను బయటకి రప్పించడంలో భాగంగా ప్రతి సంవత్సరము నిర్వహిస్తారు . ఈ విహారయాత్ర విహారంతో పాటు విజ్ఞానాన్ని అందించే దిశగా మన వరంగల్ లో ఉన్న ముఖ్యమైన ప్రాంతాలలో రెండింటిని విద్యార్థులకు చూపించారు.అందులో ఒకటి ఖిలా వరంగల్ కోట,మరియు జంతు ప్రదర్శనశాలను విద్యార్థులు మొదట ఖిలా వరంగల్ కోట వీక్షించి అందులోని కళాఖండాలను చూసి వాటి ప్రాముఖ్యతను మరియు దాని నిర్మాణాన్ని చూసి కోట నిర్మించిన రాజుల వివరాలు అడిగి తెలుసుకుని కోట నిర్మాణం లోని వారి కళాభిరుచి చూసి అబ్బురపడ్డారు. అనంతరం జంతు ప్రదర్శనశాల చేరుకుని అక్కడ నివసించే రకరకాల పక్షులను, జంతువులను చూసి కేరింతలు కొట్టారు. వాటిని అంత దగ్గరగా చూడడం ఎంతో ఆనందమైన క్షణమని వాటిని మరుపురాని సన్నివేశాలుగా మార్చుకొనుటకు అక్కడ ఎన్నో ఫోటోలు దిగి అక్కడి జ్ఞాపకాలను పదిలంగా దాచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.రాజేష్ మాట్లాడుతూ ఇలాంటి విహారయాత్రలో విద్యార్థులు పాల్గొనడం వల్ల విజ్ఞానంతో పాటు సామాజిక స్థితిగతులు అక్కడి ప్రాంతపు భాష,అలవాట్లు,అభిరుచులు తెలుస్తాయని, నేరుగా చూసిన విషయాలను సులభంగా గుర్తుంచుకుంటారని అందులో భాగంగా విద్యార్థుల పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకొనుటకు ఈ ప్రత్యక్ష బోధన ప్రక్రియ చాలా ఉపయోగ పడుతుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ఆనందంగా పాల్గొని వారి జ్ఞానాన్ని కళాతృష్ణను పెంపొందించుకొనుటకు అవకాశం లభిస్తుందని తెలియజేశారు.

# విద్యార్థులకు విజ్ఞాన--వినోదాత్మక పర్యటన

- వన్యప్రాణి సంపద, చారిత్రక వారసత్వాన్ని అన్వేషించిన గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు

**నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్ 1 (తరంగాలు):**
విద్యార్థుల్లో విజ్ఞానం, చారిత్రక అవగాహనతో పాటు పర్యావరణ పరిరక్షణపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో విద్యా, వినోదాత్మక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు వరంగల్‌లోని కాకతీయ జూలాజికల్ పార్క్, చారిత్రక వరంగల్ కోటను సందర్శించారు.కాకతీయ జూలాజికల్ పార్క్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పర్యటిస్తూ వివిధ రకాల జంతువులు, పక్షులను వీక్షించారు. వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ





ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.అనంతరం వరంగల్ కోటను సందర్శించిన విద్యార్థులు కాకతీయుల వైభవం, ప్రాంతీయ చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, అద్భుతమైన నిర్మాణ శైలిపై విలువైన విషయాలను తెలుసుకున్నారు.తరగతి గది అభ్యాసానికి భిన్నంగా విద్య, అన్వేషణ, వినోదం కలగలిసిన ఈ పర్యటన విద్యార్థులకు ఎంతో విలువైన అనుభూతిని అందించింది. విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా పర్యటనలో పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నాగోతు రాజేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. పర్యటన విజయవంతంగా నిర్వహించడంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు బూట్లు, బెల్ట్ అందజేత






**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 1 (తరంగాలు ) :** గైగొల్లపల్లి శివారు ఉడతల గూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన బూట్లు, బెల్ట్, సాక్సులు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ అనూషడ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థానాలు అ ధి రో వి ా ం చా ల ని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలకు హాజరై తమ ప్రతిభ పాఠవాలు నిరూపించుకొని ఉద్యోగం సంపాదిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి తమ సొంత ఖర్చులతో వారికి బూట్లు, బెల్టులు, సాక్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు రమాదేవి పుల్లయ్య, 9వ వార్డు సభ్యులు జిల్లా ఉమా హుస్సేన్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మక్కపల్లి పుల్లయ్య, తోడేటి వీరన్న, నవీన్, ఉపేందర్, వెంకన్న, లింగమల్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులను గుర్తించడంలో కాలయాపన ఎందుకు

•సంగిశెట్టి క్రిస్టఫర్

•టీఎంయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 1 తరంగాలు**

త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించడంలో కాలయాపన ఎందుకు జరుగుతుందో చెప్పాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించడం ఆలస్యమే అయితే ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని అలాకాకుండా ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల ఆశీస్సులతో మరోసారి అధికారంలోకి రావాలని ఆయన అన్నారు ప్రభుత్వం వేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ అన్ని సంఘాల తోటి అన్ని రాజకీయ పార్టీల తోటి సంప్రదింపులు జరిపి మూడు నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఎందుకు కాలయాపన చేస్తుందో అర్థం కావడం లేదు అన్నారు రాష్ట్రం కోసం తమ సర్వస్వాన్ని ధార పోసిన ఉద్యమకారులు రక్తాన్ని చిందించి స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకే అన్యాయం చేస్తే చరిత్ర క్షమించదని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి చరిత్ర తిరగరాయాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సంగిశెట్టి జనార్దన్ కొండాపురం శ్రీనివాస్ గడ్డమీది పరశురాములు తదితరులు పాల్గొన్నారు

## మొగి పురుగు వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలి

• మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి



**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 1 (తరంగాలు) :** వరి సాగు చేసే రైతులు మొగి పురుగు, కంకి నల్లి ఆశించడం పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని భగత్వీడు గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొగిపురుగు ఆశించడానికి అనుకూల పరిస్థితులని ఇటువంటి సమయంలో సరైన నివారణ మార్గాలు పాటించాలని సూచించారు. ఈ పురుగు ఆశించిన చిన్న మొక్కల్లో మధ్య కాడ ఎండిపోవడం పిలకలు వచ్చిన దశలో తెల్ల కంకులు ఏర్పడటం,కాండంలో పురుగు రంధ్రాలు, వ్యర్థాలు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, పురుగు ఉధృతితీవ్రంగా ఉంటే దిగుబడి తగ్గుతుందని సూచించారు. దీని నివారణకు పొలంలో కలుపు మొక్కలు, పంట అవశేషాలను తొలగించాలని, అధిక నత్రజని ఎరువుల వాడకాన్ని నివారించాలని తెలిపారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం 400 గ్రాములు లేదా కొరాజెన్ 18.5శాతం ఎస్ సి, 60 మి.లీ లేదా కార్బోసల్ఫాన్ 25శాతం ఈ సి, 400 మీ.లీ లేదా ఫిప్రోనిల్ 5శాతం ఎస్ సి, 400 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయవచ్చని సూచించారు. అదే విధంగా వరిలో కంకి నల్లి కూడా గమనించడం జరిగిందని, ఈ కంకి నల్లి ఆశించినపుడుఆకులపై పసుపు లేదా గోధుమ రంగు మార్పులు కనిపిస్తాయని, ఆకులలో పత్ర హరితం తగ్గి, తెల్లటి మచ్చలు ఏర్పడతాయని, కంకి బయటకు రావడంలో ఆటంకం కలుగుతుందని గింజలు సరిగా నిండక దిగుబడి తగ్గుతుందని తెలిపారు. దీని నివారణకు స్పైరోమెసిఫిన్ 22.9 శాతం ఎస్ సి, లీటరు నీటికి 1.0 గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వేదవ్యాస్, రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్‌లో నిబంధనలు తప్పనిసరి

•దరఖాస్తు నుంచి తనిఖీ వరకు పకడ్బందీ ప్రక్రియ

•అర్హతలు పూర్తిచేసిన ఆసుపత్రులకే ఐదేళ్ల రిజిస్ట్రేషన్

•హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 1 (తరంగాలు):** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసే ప్రక్రియ నిర్దిష్ట నిబంధనలు, పరిశీలనల ఆధారంగా జరుగుతుందని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యం సమర్పించిన దరఖాస్తు, సంబంధిత ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఆసుపత్రులకు తొలుత ఒక సంవత్సరం కాలపరిమితితో ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తామని తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులు ఆసుపత్రిని ప్రత్యక్షంగా తనిఖీ చేసి వైద్య సదుపాయాలు, వైద్యులు--సిబ్బంది అర్హతలు, మౌలిక వసతులు, వైద్య పరికరాలు, రోగులకు అందుతున్న సేవలు తదితర అంశాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు తనిఖీ నివేదికను సమర్పిస్తారని తెలిపారు. తనిఖీ నివేదికను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే సంబంధిత కమిటీ సమావేశంలో సమీక్షించిన అనంతరం, తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, సంబంధిత నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు, ప్రమాణాలను పూర్తిచేసిన ఆసుపత్రులకు మాత్రమే ఐదేళ్ల కాలపరిమితితో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, రోగుల భద్రత, నాణ్యమైన వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నామని డీఎంహెచ్ఓ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రులకు సంబంధించిన అనుమతులు, రిజిస్ట్రేషన్లు, వైద్య సేవలు లేదా ఇతర అంశాలపై వార్తలు ప్రచురించే ముందు సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల నుంచి వాస్తవాలను తెలుసుకుని, అధికారిక వివరణ తీసుకున్న తర్వాతే వార్తలను ప్రచురించాలని ఆయన మీడియా ప్రతినిధులను కోరారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా వార్తలు, ఆరోపణలు ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అనవసరమైన అపోహలు ఏర్పడే అవకాశం ఉందని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో మీడియా ప్రతినిధులు సహకరించాలని డాక్టర్ అప్పయ్య విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 1,(తరంగాలు):** వడ్డెగూడెం ఎస్సి కాలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న ఎల్లయ్య కుమారుడు చంద్రయ్య చిన్న కుమార్తె తాటికాయల అంభిక ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మంచాల ఎల్లయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది అన్నంతరం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగిందిలిఈ కార్యక్రమంలో జాఫర్ గడ్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షులు మంచాల అనిల్, ఉపాధ్యక్షులు తాటికాయల శోభన్ బాబు, ప్రధానకార్యదర్శి బొజ్జు సోమయ్య, తాటికాయల యాకయ్య, నాయకులు నల్లబోయిన రాజు,మైదం విజయ్, కుల్ల రాజు కుమార్ (ఆటో), వార్డు మెంబర్ తాటికాయల కిరణ్, బోరిగం నర్సింగం ,నాయకులు నల్లబోయిన రాజు, తాటికాయల హరికృష్ణ,మేస్త్రి యాకయ్య, సిద్ధం లింగయ్య, సంధి ప్రసాద్, తాటికాయల సహోరాజు, తాటికాయల సాయిలు,డబ్బ యాకయ్య,తాటికాయల నర్సింగం, గ్రామ పెద్దలు, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జన్ను భాస్కర్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

•పార్థివదేహానికి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్



**వర్ధన్నపేట, అక్టోబర్ 1 (తరంగాలు):** జన్ను భాస్కర్ మృతి కాంగ్రెస్ పార్టీకి, గ్రామానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ పేర్కొన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో పంతిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ జన్ను భాస్కర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జన్ను భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కక్కిరపల్లి సర్పంచ్ కంచర్ల వాణి, రాంనగర్ సర్పంచ్ స్వాతి, పంతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూరగాయల మార్కెట్‌కు నూతన కమిటీ ఎన్నిక



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 1,( తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని పాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూరగాయల మార్కెట్ శిథిలావస్థకు చేరడంతో, అదే ప్రదేశంలో నూతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూరగా యల మార్కెట్ నిర్మాణానికి అప్పటి ఇల్లందు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఇల్లందు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య నిధులు మం జూరు చేయించడంలో కీలకం గా కృషి చేశారు. ఆ నిధులతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తయి, ఇటీవల మార్కెట్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మార్కెట్‌లో వ్యాపారులకు గదుల కేటాయింపుల విషయంలో ఏర్పడిన పలు సమస్యలు, అవాంతరాలను కూడా ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పరిష్కరించు కోవడం జరిగిందని వ్యాపా రులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు, గురువారం ఇల్లందు పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల మార్కెట్ వ్యాపారుల సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కూరగాయల మార్కెట్ వ్యాపారులందరూ కలిసి, పరస్పర సమ్మతితో నూతన మార్కెట్ కమిటీని ఎన్నుకు న్నారు. అధ్యక్షులు ఎస్.కె. గౌస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణ లోద్,ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ, ఎన్నికైన కమిటీ సభ్యులకు ఈరోజు సాయంత్రం కమిటీ నియామక పత్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అందజే యనున్నట్లు తెలిపారు. అలాగే మార్కెట్ వ్యాపారుల అభిప్రా యం మేరకు ఇల్లందు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌ప ర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ , మున్సి పల్ కమిషనర్ ఎస్. సందీప్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మార్కెట్ కమిటీలో సభ్యులుగా కొనసాగాలని వ్యాపారులు కోరినట్లు తెలిపారు. ఈ సమావే శంలో ఇల్లందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండ్యాల రాజు, మున్సి పల్ కమిషనర్ ఎస్. సందీప్ , మున్సిపల్ కౌన్సిలర్ ఎం.డీ జాఫర్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, మున్సి పల్ అధికారులు, కూరగాయల మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
శుక్రవారం, 02 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## వృద్ధులను ఒంటరితనానికి గురి చేయొద్దు

• వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనంద్




**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 1,( తరంగాలు) :** వృద్ధులను ఒంటరితనానికి గురి చేయకుండా కుటుంబ సభ్యులు వారికి అండగా నిలవాలని ఇల్లందు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనం ద్ సూచించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్క రించుకుని గురువారం సింగ రేణి జేకే గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల ఆనం ద్ మాట్లాడుతూ, వృద్ధాప్యం శాపం కాదని, జీవిత అనుభ వాల పండుగ అని పేర్కొన్నా రు. నేటి కాలంలో వృద్ధులు ఎదుర్కొంటున్న ప్రధాన సమ స్య ఒంటరితనం, కుటుంబ సభ్యుల నిరాదరణ అని అన్నారు. కుటుంబ సభ్యులు వృద్ధులను గౌరవిస్తూ వారితో ఎక్కువ సమయం గడిపితే వారి మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనకాలం కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు వృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, బాధ్యతతో మెలగడం తల్లి దండ్రులు నేర్పించాలని సూ చించారు. వృద్ధుల అనుభవా లను కుటుంబానికి మార్గదర్శ కంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు విశ్వనాథం, అప్పలరాజు, యాదగిరి, సుదర్శన్ కోరి, మనోహర్, నాగేశ్వరరావు, హరి, అయిత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాలను ప్రకటించి నికర లాభాల నుండి 40శాతం బోనస్ ఇవ్వాలి

• జిఎల్ బి కేఎస్, ఐఎఫ్టియు జనరల్ సెక్రెటరీ జే. సీతారా మయ్య



**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 1,( తరంగాలు):** 2026 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ వచ్చిన లాభా లు ప్రకటించక అనుమానాలకు దారితీస్తుందనీ వెంటనే వార్షిక లాభాలను ప్రకటించాలని దానిపై 40శాతం పర్మినెంట్ కార్మికులకు,10 శాతం కాంట్రా క్టు కార్మికులకు బోనస్ ఇవ్వా లని జిఎల్ బి కేఎస్, ఐఎఫ్టి యు జనరల్ సెక్రెటరీ జే.సీతారామయ్య డిమాండ్ చేశారు. సంస్థ మనుగడలో లాభాలలో కీలక పాత్రను వారు పోషిస్తున్నారని అందువల్ల కాంట్రాక్టు కార్మికులకు 10శాతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఐఎఫ్ టియు కార్యాలయంలో గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(జిఎల్ బికేఎస్) ఇల్లందు బ్రాంచి కమిటీ సమావేశం కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐఎఫ్ టి యు జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ, సింగరేణిలో రోజువారి ఉత్పత్తి టార్గెట్ పెట్టి కార్మికులపై పనివత్తిడి పెంచి ఉత్పత్తిని తీశారని, ప్రతిరోజూ ఏరియాలవారిగా రిపోర్టులు తీసుకునే యాజమాన్యం ఏడు నెలలు కావస్తున్నా లాభాల ప్రకటన విడుదల చేయకపో వడం విడ్డూరంగా ఉందని అన్నారు. సింగరేణి సంస్థలో 40 వేల మంది గని కార్మికులతో పాటు 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు కష్టపడితేనే సంస్థకు లాభాలు వచ్చాయని అందు వల్ల కాంట్రాక్టు కార్మికుల బోన సు ఇవ్వాల్సిన అవసరం ఉంద న్నారు. కాంట్రాక్టు కార్మికుల బోనస్ కోసం ఐఎఫ్టియు కోట్లాడిందని ఆయన తెలిపా రు. గత ఎన్నికల సందర్భంగా 2023 నవంబర్ లో అన్ని కార్మికసంఘాల నాయకులతో మాట్లాడి జాయింట్ లెటర్ ను ఇచ్చి బోనస్ సాధించామని గుర్తుచేశారు. కాంట్రాక్టు కార్మి కుల శ్రమను గుర్తించి యాజ మాన్యం,ప్రభుత్వం లాభాలలో వారికి 10 శాతం బోనస్ ఇవ్వా లని సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.సారంగపాణి, రాసుద్దిన్,ప్రసాద్,నాగేశ్వరావు,బయ్యా వరప్రసాద్, రావూరి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కు బహుమతులు అందజేసిన బీజేపీ నాయకులు



**జఫర్గడ్ ప్రతినిధి,అక్టోబర్ 1,(తరంగాలు ):** మండలం లోని కూనూరు గ్రామం నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట జిల్లా పార్టీ పిలుపులో బాగంగా కూనూరు గ్రామం లో పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి ప్రజ్వల, రెండవ బహుమతి నీలు మూడవ బహుమతి ప్రణీతలకు,చిత్ర లేఖనం లో మొదట బహుమతి శ్రీవిద్య,రెండవ బహుమతి వైష్ణవి,మూడవ బహుమతి నీలం సహస్రలకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేతి వృతుల సెల్ జిల్లా కన్వీనర్ పోతోజు ఏళ్ళచారి, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందల సారయ్య, బీజేవైఎం జిల్లా నాయకులు పల్లె సంతోష్ రెడ్డి, పాల్గొనడం జరిగింది. అనంతరం సహకరించిన ప్రధానోపాధ్యాయులు కి మరియు వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం





**నల్గొండ --అక్టోబర్ 1( తరంగాలు )**
ఈరోజు జిల్లా కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్లో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళా శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో, కుటుంబాల ఎదుగుదలలో వృద్ధుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. వయసు పైబడిన వారిని భారంగా భావించకుండా, వారి అనుభవాలను నేటి తరం మార్గదర్శకంగాతీసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం, వయోవృద్ధుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల మరియు సీనియర్ సిటిజన్ల పోషణ, సంరక్షణ చట్టం 2007 పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వయోవృద్ధుల కోసం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్దలు తమ ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో కల్పిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వృద్ధాప్య పింఛన్లు, ఆసరా పథకాలు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కుటుంబంలో వృద్ధులకు ప్రేమ, ఆదరణ, మరియు గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హిమబిందు మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం కోర్టులో ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క వయవృద్ధులు ఆ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వై. శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శశి కుమార్, పర్యవేక్షకులు నాగరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వయోవృద్ధుల సంరక్షణ కేంద్రం కోఆర్డినేటర్ నవీన్, భీమనపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం





• ప్రజల అవసరాలను గుర్తించి ఆలయ మార్గం సౌకర్యవంతంగా మార్పు

• బతుకమ్మ పండుగకు మార్గం సుగమం

• ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ చొరవతో సమస్య పరిష్కారం

• ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంభం శివపటేల్

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):** అభివృద్ధి కమిటీ చైర్మన్ శివపటేల్ విజ్ఞప్తితో ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1లో శివాలయం, హనుమాన్ ఆలయాలకు వెళ్లే మార్గం వర్షాల కారణంగా బురదమయంగా మారడంతో స్థానికులు, భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. ఈ సమస్యను కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుంభం శివపటేల్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు సంబంధిత సిబ్బందితో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టారు. జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో ఆలయాలకు వెళ్లే మార్గంలో అవసరమైన చోట పైపులు ఏర్పాటు చేసి, మోరాం మట్టి పోసి రహదారిని సరిచేశారు. రానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, స్థానిక ప్రజలు ఆలయాలు, పండుగ ప్రాంగణానికి ఇబ్బందులు లేకుండా చేరుకునేలా మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్‌లకు ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1 ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ తరఫున చైర్మన్ కుంభం శివపటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగోజు నరేంద్ర చారి, ప్రచార కార్యదర్శి యాకాంబ్ర చారి, ముఖ్య సలహాదారు కొంగ కేదారి, కార్యదర్శి బింగి రమేష్, కాలనీ వాసులు బిల్ల సందీప్, ఊరుగొండ రవీందర్, కందుల రామస్వామి, కెలోజు వీరేష్, కలకోటి రాజయ్య, మేస్త్రీ రాజయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



## టీబీ రోగులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

**హనుమకొండ ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ )లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం టీబీ (క్షయ) వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ హాజరై తమ చేతుల మీదుగా టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు, వ్యాధి నుంచి త్వరగా కోలుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. టీబీ నిర్మూలన లక్ష్య సాధనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు స్వచ్ఛంద సంస్థలు, వైద్య సంఘాలు, ప్రజలు సహకరించాలని



పిలుపునిచ్చారు. టీబీ వ్యాధిపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిగ్రస్తులకు అవసరమైన వైద్య సేవలు, పౌష్టికాహారం అందించడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ





•బాధితుల ఆరోగ్యంపై ఎమ్మెల్యే ఆరా..మెరుగైన వైద్యం, అవసరమైన సహాయం అందిస్తామని హామీ

**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 1 (తరంగాలు):** ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులతో పాటు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం పరామర్శించారు.ములుగు జిల్లా తాడ్వాయి--పస్రా జాతీయ రహదారిపై సెప్టెంబర్ 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పర్వతగిరి మండలం పెద్దతండ గ్రామానికి చెందిన భార్యాభర్తలు నూనావత్ శక్రూ, కైకాలను హనుమకొండలోని సంకీర్తన ఆసుపత్రిలో ఎమ్మెల్యే పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వారి కుమారుడు గణేష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డా. శాంతి కృష్ణ ఆచార్య తండ్రి డా. వంగాల రామారావు హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డా. రామారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లెడ పాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సావిత్రి, పెద్దతండ సర్పంచ్ వీరన్న, నాయకులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు

•ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

•రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శిగా మరోసారి మణికంఠ రెడ్డి,లక్ష్మణ్ ఎన్నిక




**వరంగల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 1,(తరంగాలు)** అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్( 90వ వార్షికోత్సవాలు హన్మకొండ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో ఘనంగా జరిగాయని,28వ తేదీన జరిగిన భారీ విద్యార్థి ర్యాలీ దేశం మొత్తం విస్తృత చర్చ జరిగిందని ,29,30 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ 90 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పోరాటాలు,విజయాలు,విద్యారంగ సమస్యలపై చర్చించడం జరిగిందని,30వ తేదీ న రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నూతన ఆఫీస్ బేరర్స్ కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి పుట్ట లక్ష్మణ్ తెలిపారు.గురువారం రోజు హన్మకొండ లోని బాలసముద్రం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడిగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి(కరీంనగర్),రాష్ట్ర కార్యదర్శిగా పుట్ట లక్ష్మణ్(మేడ్చల్)లను మరోసారి ఎన్నికైనట్లు అదే విధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటిక్యాల రామకృష్ణ(ఖమ్మం )రాష్ట్ర కార్యవనిర్వహక కార్యదర్శిగా రెహమాన్(నల్గొండ)రాష్ట్ర ఉపాధ్యక్షులుగాబానోత్ రఘురాం నాయక్( నిజామాబాద్)లెనిన్ (ఉస్మానియా యూనివర్సిటీ)ముదిగొండ మురళికృష్ణ(నల్గొండ)బలుముల ప్రేమ్ కుమార్(నాగర్ కర్నూల్),రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా భాషబోయిన సంతోష్(హన్మకొండ)నెల్లి సత్య(హైదరాబాద్)సామిడి వంశీవర్ధన్ రెడ్డి(రంగారెడ్డి)జేరిపోతుల జనార్ధన్(సిద్దిపేట)ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ తెలిపారు.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయని,ఈ వార్షికోత్సవాల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి,భవిష్యత్ కార్యచరణ రూపొందించుకున్నామని,దేశంలో రాష్ట్రంలో పాలకులు విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని,బిజెపి ప్రభుత్వం విద్యా ప్రైవేటీకరణ,కాషాయీకరణకు కుట్ర చేస్తున్నదని,తెలంగాణ విభజన హామీల ప్రకారం రాష్టానికి కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా తెలంగాణ పట్ల చిన్న చూపు చూస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా,విద్యకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించకుండా,విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించకుండా సీఎం రేవంత్ రెడ్డి తర్వాత విద్యాశాఖను పెట్టుకొని విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని, రాష్ట్రంలో మద్యం షాపులను పెంచుతూ ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర చేస్తున్నారని రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం కోసం పోరాటాలు నిర్వహిస్తామని మణికంఠ రెడ్డి లక్ష్మణ్ తెలిపారు.ఈ పాత్రికేయల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు ఇటిక్యాల రామకృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెహమాన్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రఘురాం నాయక్,బాషోబొయిన సంతోష్,లెనిన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ గౌడ్, వరంగల్ జిల్లా కార్యదర్శి శరత్ నాయకులు భాను,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# గతాన్ని తలచుకుని బాధపడొద్దు వర్తమానాన్ని ఆనందంగా గడపాలి






•వయోవృద్ధుల అనుభవాలను భావితరాలకు అందించాలి: వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 1 (తరంగాలు):** వయోవృద్ధులు గతాన్ని తలచుకుని బాధపడకుండా ప్రశాంతంగా వర్తమానాన్ని ఆనందంగా గడపాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కుటుంబం, సమాజంలో ఓర్పుతో సర్దుబాటు అవుతూ తమ విలువైన అనుభవాలను భావితరాలకు అందించాలని కోరారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'స్ఫూర్తి' కార్యక్రమంలో వయోవృద్ధులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకోవడం అభినందనీయమన్నారు.తల్లిదండ్రులు తమ ఆస్తులను ముందుగానే సేల్‌డీడ్, గిఫ్ట్‌డీడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని, అవసరమైతే వీలునామా రాయాలని సూచించారు. సమస్యలు ఎదురైతే 14567 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.వయోవృద్ధులు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. అనంతరం వయోవృద్ధుల చట్టాలపై గైడ్ పుస్తకాలను, పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసే అవగాహన డిస్ప్లే బోర్డును కలెక్టర్ ఆవిష్కరించారు. వయోవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, వై.వి. గణేష్, ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, అధికారులు, వయోవృద్ధుల కమిటీ సభ్యులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# తరచూ తలనొప్పి వస్తుందా కారణాలేంటి ఏం చేయాలి



తలనొప్పి వచ్చినప్పుడు చాలామంది ఒత్తిడి, ఎక్కువసేపు తెరలను చూడడం లేదా నిద్రలేమి వంటి కారణాలను అనుకుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో తలనొప్పికి కళ్లకు సంబంధించిన సమస్యలు కూడా కారణం అవుతాయి. కంటి చూపు సరిగా లేకపోవడం, కళ్లపై అధిక ఒత్తిడి పడడం, ఎక్కువసేపు కంప్యూటర్ లేదా ఫోన్ చూడడం వల్ల నుదురు ప్రాంతంలో నొప్పి, కంటి అలసట వంటి సమస్యలు వస్తాయి. మయోపియా, హైపరోపియా లేదా ఆస్టిగ్మాటిజం వంటి చూపు సమస్యలు ఉన్నప్పుడు స్పష్టంగా చూడడానికి కంటి కండరాలు ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో లేదా ఎక్కువసేపు దగ్గరి పనులు చేసిన తర్వాత తలనొప్పి ఎక్కువగా ఉంటుంది. ఎక్కువసేపు తెరలను చూడడం వల్ల రెప్పలు తక్కువగా కొట్టుకోవడం, కళ్లలో పొడిబారడం, కంటి కేంద్రీకరణ కండరాలు ఒకే స్థితిలో ఉండడం కూడా ఒత్తిడిని పెంచుతాయి.

## దగ్గరి వస్తువులను తదేకంగా చూస్తే..

దగ్గరి వస్తువులను చూడడంలో రెండు కళ్ల సమన్వయం సరిగా లేకపోయినా తలనొప్పి వస్తుంది. చదవడం లేదా తెరలను చూడడం మొదలుపెట్టిన తర్వాత తలనొప్పి క్రమంగా పెరగడం, అక్షరాలు కదులుతున్నట్లు లేదా రెండుగా కనిపించడం, ఒక కన్ను మూసుకుని చదివితే సౌకర్యంగా అనిపించడం వంటి లక్షణాలు ఉంటే కళ్ల సమన్వయానికి సంబంధించిన సమస్య ఉండే అవకాశం ఉంది. అలాగే తలనొప్పికి ముందు మెరుస్తున్న కాంతులు, జిగ్‌జాగ్ గీతలు లేదా కొంతసేపు చూపు కనిపించకపోవడం వంటివి కనిపిస్తే అది సాధారణంగా కంటి వ్యాధి కాకుండా దృశ్య ప్రకాశంతో కూడిన మైగ్రేన్‌కు సంబంధించిన నాడీ వ్యవస్థ లక్షణం అయ్యే అవకాశం ఉంది. సాధారణంగా ఈ లక్షణాలు రెండు కళ్లలోనూ కనిపించి 20 నుంచి 30 నిమిషాల్లో తగ్గిపోతాయి.

## ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..

అయితే కొన్ని లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ఒక కంటిలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, కళ్లు ఎర్రబడడం, చూపు మసకబారడం, కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం, వికారం లేదా వాంతులు ఉంటే తీవ్రమైన గ్లాకోమా వంటి అత్యవసర పరిస్థితి అయ్యే వీలు ఉంది. కంటి కదలికతో నొప్పి రావడం, ఆ తర్వాత ఒక కంటిలో చూపు తగ్గడం లేదా రంగులు వెలిసినట్లు కనిపించడం ఆప్టిక్ న్యూరైటిస్‌కు సంకేతం అవుతుంది. తలలో ఒత్తిడి పెరగడం వల్ల ఆప్టిక్ నాడిలో వాపు ఏర్పడినప్పుడు ఉదయం లేచిన వెంటనే లేదా నిద్రించినప్పుడు తలనొప్పి ఎక్కువగా ఉండడం, దగ్గినప్పుడు లేదా ఒత్తిడి పెట్టినప్పుడు నొప్పి పెరగడం, నిలబడినప్పుడు కొద్దిసేపు చూపు మసకబారడం, చెవుల్లో శబ్దం వినిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్య పరీక్ష అవసరం.

# మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిరు సత్కారం

•1000రోజుల పాలన మీద చర్చ

•ఆరు గ్యారంటీ లు అమలు చేయమని కోరిన డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు

**వరంగల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 1,(తరంగాలు)** పెద్దపల్లి జిల్లా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మాల మహానాడు అఫ్ ఇండియా,పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్ ఆధ్వర్యంలో క్యాంపు ఆఫీస్ లో మాల మహానాడు అఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు డా.పసుల రాంమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కమిటీ,రాష్ట్ర కమిటీ నాయకులను పరిచయం చేసి ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి అయినా సందర్భంగా ఎమ్మెల్యేని ఆరు గ్యారంటీలు కూడా పూర్తి చేయాలని కోరారు తప్ప కుండా ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు అనంతరం ఎమ్మెల్యే ను శాలువా తో చిరు సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాల మహానాడు అఫ్ ఇండియా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ నెలకంటి



రాము,జక్కుల. నారాయణ ( స్టేట్ చీఫ్ అడ్వైజర్ )దేవి. లక్ష్మి నర్సయ్య (వర్కింగ్ ప్రెసిడెంట్ స్టేట్ )దాముక. పవన్,దుబాసి సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 02 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# విధ్వంసం సృష్టించిన ఇషాన్ కిషన్

- లంకను గెలిచిన భారతం
- 45 పరుగులకే శ్రీలంక ఆలౌట్..
- 124 పరుగుల తేడాతో భరత్ విక్టరీ



2026 ఆసియా క్రీడల రెండో క్రికెట్ సెమీ-ఫైనల్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఈ టోర్నీలో తొలిసారిగా అడుగుపెట్టిన భారత్.. వర్షం వచ్చినప్పుడల్లా భారత్‌ను ఎందుకు ఛాంపియన్‌గా పరిగణిస్తారో నిరూపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 169 పరుగులు చేసింది. ఆ తర్వాత 9.5 ఓవర్లలో శ్రీలంకను 45 పరుగులకే ఆలౌట్ చేసి.. 124 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున అభిషేక్ శర్మ మోస్ట్ సక్సెస్‌ఫుల్ బౌలర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ కేవలం 5 బంతుల్లో 2 పరుగులకే 2 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ఓవర్‌లోని చివరి మూడు బంతులకు శ్రీలంక వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల తర్వాత శ్రీలంక స్కోరు 43-7గా ఉండగా.. ఆ తర్వాతి ఐదు బంతుల్లో అభిషేక్ శర్మ బౌలింగ్ భారత్‌కు విజయాన్ని ఖాయం చేసింది. జపాన్‌లో నిషిన్ నగరంలోని కొరోగి స్పోర్ట్స్ పార్క్ స్టేడియం వేదికగా శ్రీలంక జట్టుతో జరుగుతున్న ఆసియా క్రీడల సెమీ-ఫైనల్ మ్యాచ్ లో భారత్ అద్భుతంగా రాణించింది. క్లిష్టమైన పిచ్ పై భారత్ అద్భుతంగా పోరాడి భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 170 పరుగు భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆరంభంలోనే అద్భుతమైన ప్రారంభం లభించింది. మొదటి 3 ఓవర్లలోనే అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లను వరుసగా పెవిలియన్ పంపి టీమిండియాను దెబ్బతీసింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ తడబడుతున్న సమయంలో యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ భయపడకుండా కౌంటర్ ఎటాక్ ప్రారంభించాడు. కేవలం 21 బంతుల్లో 38 పరుగులు సాధించి ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. వైభవ్ సూర్యవంశీ దాడితో భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 58/2 స్కోరుతో బలమైన స్థితిలో నిలిచింది. అయితే మిడిల్ ఓవర్లలో శ్రీలంక స్పిన్నర్లు మ్యాచ్ ను మళ్లీ తమ వైపు తిప్పుకున్నారు. సహన్ అరచ్చిగే బౌలింగ్‌లో వైభవ్ సూర్యవంశీ ఔట్ కాగా.. వనుజ సహన్ బౌలింగ్‌లో శ్రేయస్ అయ్యర్ (13) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లంక స్పిన్నర్లు పకడ్బందీ బౌలింగ్‌తో రన్ రేట్‌ను కట్టడి చేస్తూ వరుస వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్, తిలక్ వర్మ, శివమ్ దూబె తక్కువ స్కోర్లకే నిష్క్రమించడంతో భారత్ ఒకానొక దశలో 151/7తో కష్టాల్లో పడింది. ఓ వైపు వరుసగా వికెట్లు పడుతున్నప్పటికీ ఇషాన్ కిషన్ ఒంటరి పోరాటం చేస్తూ ఇన్నింగ్స్ ను నిలబెట్టాడు. ఆరంభంలో నిలకడగా ఆడిన ఇషాన్ కిషన్.. డెత్ ఓవర్లలో చెలరేగిపోయి 46 బంతుల్లో 80 పరుగులు సాధించాడు. చివరిలో వాషింగ్టన్ సుందర్ మెరుపు కామియో జోడించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. శ్రీలంక ఫైనల్ టికెట్ ఖాయం చేసుకోవాలంటే 170 పరుగులు చేయాల్సి ఉంది. పిచ్ స్పిన్ కు అనుకూలిస్తుండటంతో ఈ ఛేజింగ్ చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగనుంది. మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడం ద్వారా భారత్ తన విజయాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. ఆ తర్వాత, జస్ప్రీత్ బుమ్రా తొలి ఓవర్‌లోనే 2 వికెట్లు తీసి భారత్ విజయాన్ని దాదాపు ఖాయం చేశాడు. ఆ తర్వాత శ్రీలంక జట్టు పేకముక్కల్లా కూలిపోయి 45 పరుగులకే ఆలౌట్ అయింది. 124 పరుగుల తేడాతో గెలిచి భారత్ రికార్డు కూడా సృష్టించింది. ఫైనల్‌లో భారత్ పాకిస్తాన్‌తో తలపడనుంది. సెమీఫైనల్స్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంది. అయితే ఆసియాలో ఏ జట్టు కూడా భారత జట్టుకు సవాలు విసరలేకపోతోంది. అందువల్ల భారత్ స్వర్ణ పతకం విజయం ఖాయంగా భావిస్తున్నారు.

## ప్రపంచకప్ కంటే గోల్డ్ మెడల్ గొప్పది

ఆసియా గేమ్స్ 2026లో బంగారు పతకం గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభ వమని, ప్రపంచకప్ కంటే గొప్ప విజయమని టీమిండి యా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అన్నాడు. ఆసియా గేమ్స్ 2026లో భారత్ పురుషుల క్రికెట్ టీమ్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. గురు వారం శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ 124 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. శనివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. సెమీఫైనల్ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అక్షర్ పటేల్..తన అనుభవాలను పంచుకున్నాడు. గేమ్ విలేజ్‌లో ఉండటం ప్రత్యేక అనుభూతినిస్తోందని చెప్పాడు. 'ఏ జట్టు అయినా గెలవాలంటే గట్టిగా ప్రయత్నించాలి. మేం చేయాల్సింది మేం చేశాం. అయితే ఈ మ్యాచ్ ఆడేందుకు చాలా రోజులు ఎదురుచూడాల్సి వచ్చింది. వర్షం పడటం వల్ల మ్యాచ్‌లు జరగలేదు. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ జరిగినప్పటికీ జట్టులోని ప్రతీ ఒక్కరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఇదే పిచ్‌పై జరిగాయి. ఆ మ్యాచ్‌లు చూశాక ఈ వికెట్‌పై 140-150 పరుగులు చేస్తే గెలిచే అవకాశం ఉంటుందని అంచనా వేశాం. కానీ మేం అదనంగా(169) 10-15 పరుగులు ఎక్కువే చేశాం. మ్యాచ్ ఆరంభంలో బంతికి డ్రిఫ్ట్, టర్న్, బౌన్స్ బాగా లభించాయి. పాకిస్థాన్‌తో జరిగే ఫైనల్ మ్యాచ్ ఏ వికెట్‌పై ఆడిస్తారనే దానిపై ప్రస్తుతం మాకూ సమాచారం లేదు. దీని గురించి మాట్లాడాం కానీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. అయితే ఇక్కడి మైదానంలో మూడు వికెట్లు ఉన్నాయి. మూడూ దాదాపు ఒకేలా పగుళ్లతో కనిపిస్తున్నాయి. కాబట్టి ఏ వికెట్‌పై ఆడినా పిచ్ ప్రవర్తనలో ఎలాంటి తేడా ఉండే అవకాశం లేదు. ఇక్కడి భారతీయ రెస్టారెంట్ల నుంచి పార్సిల్ తెప్పించుకొని తింటున్నాం. తిండి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఇక్కడ మూడు, నాలుగు ఇండియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. వాళ్ల ఫుడ్ బాగా వండుతున్నారు. జపాన్‌లో క్రికెట్ ఎక్కువగా ఆడరన్న విషయం తెలిసిందే. కానీ వాళ్ళు చేస్తున్న కృషి మాత్రం అద్భుతం. మైదానంతో పాటు వాతావరణం విషయంలో వాళ్ళ పరిమితుల మేరకు మంచి ఏర్పాట్లు చేశారు.

# శాఖలపై సమగ్ర సమాచారం లేకుండా ఎందుకు వచ్చారు?

- దిశా సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి
- వచ్చే సమావేశానికి శాఖల పూర్తి సమాచారంతో రావాలి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలి
- అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి:
- అధికారుల పనితీరుతోనే ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజలకు చేరుతాయి
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 1,తరంగాలు : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర సమాచారంతో దిశా సమావేశానికి హాజరుకావాల్సిన అధికారులు పూర్తి వివరాలు లేకుండా రావడంపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దిశా కమిటీ సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, వచ్చే సమావేశానికి తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని స్పష్టం చేశారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, విద్య, మహిళా శిశు సంక్షేమం, రహదారులు, పురావస్తు తదితర శాఖల పరిధిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, చేపట్టాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### సమగ్ర సమాచారంతో ఎందుకు రాలేదు?

కొన్ని శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారం లేకుండా అధికారులు సమావేశానికి హాజరుకావడంపై ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం లేకుండా దిశా సమావేశానికి ఎందుకు వచ్చారు?" అని అధికారులను ప్రశ్నించారు. ఇకపై సమావేశానికి వచ్చే ప్రతి అధికారి తన శాఖకు సంబంధించిన పథకాల అమలు, పురోగతి, ఖర్చులు, పెండింగ్ పనులు, సమస్యలు, తదుపరి చర్యలపై పూర్తి సమాచారంతో రావాలని సూచించారు. దిశా సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారి హాజరుకాకుండా ఇతర అధికారులు రావడంపై కూడా ఎంపీ ఆరా తీశారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారి ఎందుకు హాజరుకాలేదో లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

### తదుపరి సమావేశానికి పూర్తి వివరాలతో రావాలి

"వచ్చే దిశా సమావేశానికి ప్రతి శాఖ అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలి. కేంద్ర పథకాలు ఎంతవరకు అమలవుతున్నాయి? ఎంత నిధులు వచ్చాయి? ఎంత ఖర్చు చేశారు? ఏ పనులు పూర్తయ్యాయి? ఏవి పెండింగ్‌లో ఉన్నాయి? సమస్యలు ఏమిటి? వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి? అనే వివరాలు స్పష్టంగా ఉండాలి" అని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.కేంద్ర పథకాల అమలు పురోగతిపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. దిశ కమిటీ లక్ష్యాల్లోనే కేంద్ర పథకాల అమలును పర్యవేక్షించడం, క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం, అమలులో సమయపాలనను నిర్ధారించడం ఉన్నాయి.

### ఎంపీ ఫండ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి

తన ఎంపీ నిధులను వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా 90 శాతం కేటాయించినప్పటికీ ఆన్లైన్లో మాత్రం వాటి నమోదు సంఖ్యను తక్కువ చూపడం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ ఫండ్స్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పూర్తయిన పనులకు సంబంధించిన చెల్లింపులు కూడా వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

### రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపీ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు శాస్త్రీయ సూచనలు అందించాలన్నారు.

### గర్భిణీల వివరాలు 100 శాతం నమోదు చేయాలి

వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సందర్భంగా గర్భిణీల వివరాలు 100 శాతం ఎందుకు నమోదు కావడం లేదని డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్యను ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. గర్భిణీల వివరాలను తప్పనిసరిగా వంద శాతం నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మధుమేహ బాధితులకు ఇన్సులిన్ అందుబాటులో ఉందా లేదా పరిశీలించాలని సూచించారు. పేద ప్రజలకు ఇన్సులిన్ కొనుగోలు చేయడం భారంగా మారుతున్నందున ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మేరకు మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తాను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు.ఓపీ విధానంలో అందుతున్న క్యాన్సర్ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో వంద శాతం అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.

### బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలపై చర్యలు

ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాలల పరిరక్షణకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఎంపీ ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయం చేసుకుని బాల్యవివాహాల నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు.

### ప్రమాద ప్రాంతాలను గుర్తించి చర్యలు

జిల్లాలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను రహదారుల శాఖ, జాతీయ రహదారుల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాలకు కారణాలను గుర్తించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### వరంగల్ మ్యూజియం అభివృద్ధిపై ప్రతిపాదనలు

వరంగల్ మ్యూజియం అభివృద్ధికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ ఆదేశించారు. మ్యూజియం అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

అధికారుల పనితీరుతోనే ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రజలకు చేరుతాయని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే క్షేత్రస్థాయిలో అభివృద్ధి, మార్పు కనిపిస్తుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

